



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 25 జూలై 2025 పేజీలు 13


రామన్న పుట్టిన రోజున...

## అవినాష్ రెడ్డి స్మైల్ ఏ గిఫ్ట్

- 150 మంది నిరుపేద ఆడ పడుచులకు కుట్టు మిషన్లు
- పలువురు దివ్యాంగులకు స్కూటీలు అందజేత
- సొంత నిధులతో షాబాద్ మాజీ జడ్పీటీసీ అవినాష్ రెడ్డి సేవా కార్యక్రమాలు
- కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా అందరి కళ్ళల్లో ఆనందం చూడాలని ఆకాంక్ష
- స్టార్ గార్డెన్ లో ఘనంగ కేటీఆర్ జన్మదిన వేడుకలు
- కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ... కేటీఆర్ స్ఫూర్తితో పేదలను ఆదుకుంటానని వెల్లడి



షాబాద్, మేజర్ న్యూస్ (జూలై 24) :కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ... కేటీఆర్ స్ఫూర్తితో సమాజ సేవకులమవుతాం. అంటూ షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. టిఆర్ఎస్ వినాయకుడు కేటీఆర్ జన్మదిన సందర్భంగా గురువారం నాడు షాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మిగతా 2లో



భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించాలనే ఉద్దేశంతో

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం...

- రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



పరిగి, మేజర్ న్యూస్ (జూలై 24)

విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత అనే తలంపుతో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర సమాచార సాంకేతిక మరియు పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తుంకులగడ్డ ప్రాం తంలో రూ.200 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు రాష్ట్ర సమాచార సాంకేతిక మరియు పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, స్థానిక శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి లతో కలిసి శంఖుస్థాపన చేశారు. మిగతా 3లో

తాండూరు ప్రాంతంలో నాలుగు రోజుల నుండి

## "దంచి కొడుతున్న వానలు"

- తాండూరులోని పలు కాలనీలు జలమయం
- సెగ్మెంట్‌లోని వివిధ చోట్ల తెగిపోయిన రోడ్లు
- నీటిలో మునిగి పోయిన పచ్చని పంటలు
- ఎడతెరిపిలేని వర్షాలతో లబో దిబో అంటున్న రైతులు ప్రజలు

3లో



విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు

## మెనూ ప్రకారం భోజనం అందించాలి...

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



పరిగి.మేజర్ న్యూస్ (జూలై 24). విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం పరిగి నియోజకవర్గం లో సాంఘీక సంక్షేమ బాలుర పాఠశాల / కళాశాల మరియు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు పాఠశాలల ను సందర్శించి తరగతి గది, వంటశాల, ఆహారం నాణ్యత, బియ్యం నాణ్యత ను, పరిసరాలను పరిశీలించారు. మిగతా 3లో

విద్యారంగ అభివృద్ధికి

## కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 24): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సార ద్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన, సౌకర్యాల పెంపుకు కోట్ల రూపాయల నిధులు కేటా యిస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మిగతా 2లో

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను

## అర్హులందరికీ అందజేయాలి

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జూలై 24) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మిగతా 2లో

# మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం



- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్
- హామీలు ఇచ్చినపుడు రాజ్యాంగ చట్టాలు గుర్తుకు రావా!
- కాలయాపన చేయడానికే అర్డినెన్సు

మహేశ్వరం,మేజర్‌న్యూస్ (జూలై 24): మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని, రాజ్యాంగ చట్టాలు కూడా మతపరమైన రిజర్వేషన్లను ఒప్పుకోవడం లేదని, 55 సంవత్సరాలు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీకి బీసీలు గుర్తు రాలేదా అని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్‌గౌడ్ అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు టి యాధిష్ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ బిల్లు పై బిజెపి వైఖరి స్థానిక సంస్థల ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహం పై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముస్లిం మైనార్టీలకు చెందిన 10 శాతం రిజర్వేషను తొలగించాలని డిమాండ్ చేశారు.18 నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు పేరుతో బిజెపి పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన రంగారెడ్డి జిల్లాలో బిజెపి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మంత్రి వర్గంలో బీసీలకు సముచిత స్థానం కల్పించి 42 శాతం పదవులు ఇచ్చి చిత్తశుద్ధి చాటుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి బీసీ ముఖ్యమంత్రులను ఎస్సీ రాష్ట్రపతి ఎస్టీ రాష్ట్రపతిని చేసిన ఘనత బిజెపికి దక్కిందని గుర్తు చేశారు. 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లు అమలులో పూర్తిగా వైపల్యమైందని, హామీలు ఇచ్చినప్పుడు రాజ్యాంగ చట్టాలు గుర్తుకు రాలేదా ఇప్పుడు ఆర్డినెన్స్ పేరుతో బిజెపి పై నిపంవేసి ఎన్నికలు వాయిదా వేయడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి కొంటుపడుతుందని ఆర్డినెన్స్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలకు గుణపాఠం తప్పదని, ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన రంగారెడ్డి జిల్లా పరిషత్ తో పాటు మెజార్టీ ఎంపీపీ, ఎంపీటీసీ స్థానాలను బిజెపి కైవసం చేసుకుని సత్తా చాటుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ,స్థానిక సంస్థల జిల్లా ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్, కిసాన్ మోర్చా కార్యదర్శి బస్వ పాపయ్యగౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, ఎన్నికల మండల ఇంచార్జ్ కె అనంతయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, బీజేవైఎం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కుండే వెంకటేష్,కిసాన్ మోర్చా ప్రధానకార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్,జిల్లా కార్యదర్శి అయిళ్ల యాదయ్య గౌడ్ , యువమోర్చా అధ్యక్షుడు శ్రావణ్,కుండె కుమార్,కాసుల సురేష్, పంతు నాయక్, హనుమంతు నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రామన్న పుట్టిన రోజున...

# అవినాష్ రెడ్డి స్మైల్ ఏ గిఫ్ట్

**మొదటిపేజీ తరువాయి...** ఈ క్రమంలో కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు గిఫ్ట్ ఏ స్మైల్ కింద 150 మంది మహిళలకు కుట్టు మిషన్లు, పలువురు వికలాంగులకు స్కూటీలను షాబాద్ మధు జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి తన సొంత నిధులతో పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

తెలంగాణ ఉద్యమ నేతగా, మంత్రిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) స్ఫూర్తితో సమాజ సేవకు, పేదలను ఆదుకునే సేవా భావానికి అలవాటు పడతామని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అవినాష్ రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ... యువనేత కేటీఆర్ తెలంగాణ సమాజ పునర్నిర్మాణం కోసం చేస్తున్న సేవలో తాను భాగస్వామ్యం అవుతానని, ఇందులో భాగంగానే ఇప్పటివరకు దాదాపుగా రెండు కోట్ల పై చిలుకు వరకు సొంత నిధులు వెచ్చించి స్కూటీలను, కుట్టు మిషన్లను, ట్రై సైకిళ్లను అందించినట్లు అవినాష్ రెడ్డి వెల్లడించారు. సమాజంలో పదవుల కంటే ప్రజాసేవలో ఉన్న సంతోషం, ఆనందం ఇంకొకటి ఉండదని అన్నారు. రాజకీయాలకు అతీతంగా షాబాద్ మండలం తో పాటు రంగారెడ్డి జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, పేదల కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. దేశంలోని యువ నేతల్లో ఒకరుగా నిలుస్తున్న కేటీఆర్ తెలంగాణ రాజకీయ వ్యవస్థలో ఓ స్ఫూర్తిదాయకమైన నాయకుడని,
ఆయన స్ఫూర్తి అందరికీ అవసరమని చెప్పారు. ఎన్నికలు, రాజకీయాలతో సంబంధం లేకుండా తెలంగాణ సమాజాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అవినాష్ రెడ్డి వివరించారు.

# విద్యారంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



**మొదటిపేజీ తరువాయి...** కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు శాయశక్తులా కృషిచేస్తున్నట్లు ఆయన వివరించారు. కడ్తాల్ మండలం మైసిగండి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వం 6లక్షల రూపాయలతో మంజూరు చేసిన వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడ్డ నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, నైట్ డ్రెస్, స్పోర్ట్స్ డ్రెస్, ట్రంక్ బాక్స్‌లను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువును కష్టంతో కాకుండ ఇష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నతంగా ఎదుగుతారని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్యసాధనకు పట్టుదలతో ముందుకు సాగాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలను 200 శాతం, మెస్ చార్జీలు 40 శాతం పెంచి విద్యార్థులందరికి పౌష్టిక ఆహారం అందేవిధంగా చర్యలు చేపట్టారన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో ఐఐటీ, ఐఐఐటీల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. మండలంలో అన్ని స్కూల్ లో కంటే మంచి ప్రతిభ కనబరుస్తూ పదవతరగతిలో ఉత్తీర్ణత శాతం మెరుగ్గా కనబరుస్తున్న విద్యార్థుల ను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.అనంతరం పాఠశాల వసతిగృహం ఆవరణంలో రెండు కోట్ల 70 లక్షల నిధులతో నిర్మాణంలో ఉన్న అధనపు గదులు, డైనింగ్ హాల్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే కసిరెడ్డి పరిశీలించి పనుల్లో నాణ్యతను పాటించాలని డిఈ, కాంట్రాక్టర్లకు సూచించారు.అనంతరం పాఠశాల భవనం ఆవరణలో ఆయన వివిధరకాల మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆమనగలు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్‌లాల్ నాయక్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను

# అర్హులందరికీ అందజేయాలి





**మొదటిపేజీ తరువాయి...** గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని బిఎంఆర్ సార్థ ఫంక్షన్ హాల్ లో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని అన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులను మంజూరు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలెంజ్ గా తీసుకున్నారని తెలిపారు.ప్రభుత్వ పథకాలపై మున్సిపల్ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇంటింటికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు అధికారులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. వందకు వందశాతం మందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు మున్సిపల్ అధికారులు, గ్రామపంచాయతీలలో సెక్రటరీలు బాధ్యత తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినప్పటి నుంచి గృహ జ్యోతి పథకం కింద అర్హత పొందిన ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందజేయడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసిసిబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, డిఎస్ఓ వనజాత రెడ్డి, డీపీఆర్ఓ వెంకటేశం, డిపిఓ సురేష్ మోహన్, అబ్దుల్లాపూర్ మెట్ తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి, కమీషనర్లు అమరేందర్ రెడ్డి, బాల కృష్ణ, కమీషనర్ సత్య నారాయణ రెడ్డి, మున్సిపల్ వార్డ్ అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెంలో ఘనంగా కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై: 24): గురువారం నాడు చౌదరి గూడెం మండల ము లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు జరిపారు. మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్ ఆధ్వర్యములో జరిగింది. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బంగారు రామచంద్రయ్య, గుఱ్ఱం పల్లి పెద్ద కూరివా మల్లేశ్, బైరం పల్లి అంజయ్య, మండల బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు ధీమా గణేశ్, మాజీ సర్పంచ్ అక్రమ్, వర్కలా శివరాజ్, కొండి యాదయ్య, మాజీ సర్పంచ్ బంగారు గోపాల్, అజ్మీర్, వడ్ల శ్రీనివాస్ చారి, గొల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా వెంకట రంగారెడ్డి వర్ధంతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 24) :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన కొండా వెంకట రంగారెడ్డి సేవలు మరువలేనివని చేవెళ్ల బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత్‌రెడ్డి అన్నారు. రంగారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రంగారెడ్డి చేసిన సేవలకు గుర్తింపుగా జిల్లాకు ఆయన పేరు పెట్టారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో యువనాయకులు డా.వైభవ్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ శర్వలింగం, బీజేపీ నాయకులు జైశంకర్‌గౌడ్, పీసరి శ్రీకాంత్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, పాగా వెంకటేష్, మధుకర్‌రెడ్డి, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, భార్గవ్‌రెడ్డి, గణేష్, ప్రకాష్, జయసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించాలనే ఉద్దేశంతో

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం...



మొదటిపేజీ తరువాయి...

**ఇంటిగ్రేటెడ్ స్కూల్ మ్యాప్‌ను మంత్రికి వివరిస్తున్న జిల్లా కలెక్టర్.**

అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు దృఢ సంకల్పంతో ఉందన్నారు. భావితరాలకు బంగారు భవిష్యత్తు కల్పించాలని ఉద్దేశంతో కోట్లాది నిధులను కేటాయించి కులాలకు అతీతంగా విద్యను అభ్యసించేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణాలను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. కుల వర్గాలతో సంబంధం లేకుండా ఒకే నీడ కింద అందరూ చదువుకోవాలని ఒక మంచి సంకల్పంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనతోపాటు జనరల్, స్పోర్ట్స్ ఆడిటోరియంలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి కుటుంబంలో పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని సంకల్పాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పరిగి నియోజకవర్గ ప్రాంతానికి సాగునీరు అందించే దిశగా సింహ భాగంగా పనిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు సర్వే నిమిత్తం ప్రభుత్వ ఉత్తర్వులు ఇప్పిస్తానని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సోదరులకు రైతు భరోసా కింద 9 రోజుల్లో 9,000 కోట్ల రూపాయలను అందించడం జరిగిందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం రైతు పక్షాన ఉంటుందని, రైతులు నిశ్చితంగా ఉండాలని మంత్రి తెలిపారు. అనంతరం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల దశా దిశను మార్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కుల మతాలకు సంబంధం లేకుండా అందరికీ ఒకే మేధస్సు ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను ఎదగడానికి ప్రభుత్వం సహకరిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గానికి తాగునీటి ప్రాజెక్టుకు తోడ్పాటు అందించాలని ఆయన మంత్రిని కోరారు. శంఖుస్థాపన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిఇఓ రేణుకాదేవి, ఆర్డీవో వాసు చంద్ర, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిబిసిడిఓ ఉపేందర్, డిఎండబ్ల్యూఓ రాజేశ్వరి, ఈడబ్ల్యూఐడిసి చీఫ్ ఎగ్జిక్యూటివ్ శైలేందర్ రాజ్, తహసిల్దార్ వెంకటేశ్వరి,మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి, అధికారులు , స్థానిక నాయకులు లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టీఆర్ఆర్.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్ బాబు.

## విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు

# మెనూ ప్రకారం భోజనం అందించాలి...



**హాస్టల్‌లో బియ్యం పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్,ఎస్పీ.**

మొదటిపేజీ తరువాయి... ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో భోజనం అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పఠన సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుక దేవి, ఆర్ డిఓ వాసు చంద్ర,తహసిల్దార్ వెంకటేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంగా చదివేలా వాతావరణం కల్పించాలి

- కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి
- శామీర్ పేట జిల్లా పరిషత్ పాఠశాల సందర్శనలో విద్యా వసతులపై సమీక్ష



**పాఠశాల వసతులపై వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్..**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 24):
విద్యార్థులు ఉత్సాహంగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. గురువారం ఆయన శామీర్ పేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా శాఖాధికారిణి ఐ. విజయకుమారితో కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య, తరగతి గదుల లభ్యత గురించి ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. అదనపు గదులు, మరుగుదొడ్లు అవసరమని ప్రధానోపాధ్యాయుడు వివరించగా, తగిన అంచనాలు వేయించి ప్రతిపాదనలు పంపించాలని ఇంజనీర్లకు కలెక్టర్ సూచించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్, సిలబస్ ఎంతవరకు పూర్తయ్యిందో, మధ్యాహ్న భోజన నాణ్యత ఎలా ఉందో తెలుసుకున్నారు. విద్యార్థులు అన్ని సౌకర్యాలు సంతృప్తికరంగా ఉన్నాయని, భోజనం కూడా బాగున్నదని సమాధానం ఇచ్చారు.

కలెక్టర్ పాఠశాల అంతటా తిరిగి పరిశీలన చేశారు. కంప్యూటర్ ల్యాబ్‌ను కూడా పరిశీలించారు. తరగతులు గంటల తరబడి కొనసాగించకుండా, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించాలనే అంశాన్ని అధ్యాపకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ముచ్చటిస్తున్న కలెక్టర్ మను చౌదరి

# తాండూరు ప్రాంతంలో నాలుగు రోజుల నుండి "దంచి కొడుతున్న వానలు"

**తాండూరు మేజర్ న్యూస్ :(జూలై 24)**
వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో నాలుగు రోజుల నుండి ఏడాతేరిపి లేకుండా జోరుగా వర్షాలు కురువడం తో రైతులు, ప్రజలు తదితరులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు రోజుల క్రితం సోమవారం అర్ధ రాత్రి నుండి ప్రారంభమైన జోరు వానలు గురువారం వరకు కురుస్తూనే ఉన్నాయి. ఏడాతేరిపి లేని వానలమూలంగా ఇబ్బందులతో పాటు. తీవ్ర నష్టం కూడా జరుగుతుంది. వర్షాల మూలంగా తాండూరు టౌన్ లోని వివిధ కాలనీలు జలమయం కావడం, నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాలలో వందలాది ఎకరాల్లో పత్తి, కంది, పెసర, మినుప. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. తాండూరు లోని మార్కెండియా కాలనీ, గ్రీన్ సిటీ. తదితర కాలనీలా పరిస్థితి ఘోరంగా మారింది. తాత్కాలికంగా కొన్ని చర్యలు చేపట్టిన ఆ కాలనీలా వాసులకు తిప్పలు తప్పడం లేదు కబ్జాలకు గురైన చిలుక వాగును పూర్తిగా తమ అధీనంలోకి తీసుకోకుంగా తూ తూ మంత్రాంగా నిర్మాణం పనులు చేపట్టాడం తో నీరు



సాపిగా వెళ్ళాదు అని పలువురు అంటున్నారు . తాండూరు మండలం బెల్కటూరు, అల్లాపూర్, ఇనెల్లి. గ్రామాల దగ్గర ఉన్న బ్రిడ్జి ల పై నుండి నీరు బాగా ప్రవహించడం తో రాకపోకలకు బ్రేక్ పడుతుంది. బెల్కటూరు దగ్గర నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి తెగిపోవడం తో మరింత ఇబ్బందిగా మారింది. పెద్దేముల్ మండలం ఇందూర్ గ్రామం లోని దళిత కాలనిలోని కొన్ని ఇళ్లలోకి నీరు చేరడం తో లబోదిబో అంటున్నారు. యాలల, పెద్దేముల్, బషీరాబాద్. తాండూరు. మండలాల్లో వేలాది ఎకరాలల్లో కంది, పత్తి. పెసర, మినుము, తదితరపంటలు సాగు చేస్తున్నారు కొన్ని చోట్ల పొలాల్లో నీరు నిలిచి పోవడంతో పంటలకు తీవ్ర నష్టం జరుగుతుంది. వ్యవసాయ శాఖ అధికారులు పొలాల వైపు కన్నెత్తి చూడడం లేదు అని రైతులు ఆరోపిస్తున్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి
- చేవెళ్లలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 24) : తెలంగాణలో బీఆర్ఎస్ రోజురోజుకు బలపడుతుందని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం చేపడుతుందని డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా గురువారం చేవెళ్ల పట్టణకేంద్రంలోని శంకర్‌పల్లి చౌరస్తాలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో ప్రజలు విసుగు చెందారని, రైతులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు నిరంతరం కష్టపడి పనిచేయాలన్నారు. కేసీఆర్, కేటీఆర్, సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు, మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, మాజీ సర్పంచులు శేరి శివారెడ్డి, ఊరడి నర్సింలు, ప్రభాకర్‌రెడ్డి,మల్లారెడ్డి, నరహరిరెడ్డి, ఎన్ను జంగారెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు కరుణాకర్‌రెడ్డి, అబ్దుల్ గని, వెంకటేశ్‌ముదిరాజ్, నాయకులు వంగ శ్రీధర్‌రెడ్డి, నర్సింలు, గుడుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, స్వామిగౌడ్, వనం మహేందర్‌రెడ్డి, శేరి రాజు, గుండెనోళ్ల మాణిక్యం, ఆరీఫ్, మాణిక్యరెడ్డి, మాధవరెడ్డి, రాంప్రసాద్, కుమార్‌గౌడ్, మహేందర్, కృష్ణారెడ్డి, శంకరయ్య తదితరులు ఉన్నారు.

## నేడు కొత్తగూడలో ఐశ్వర్య లక్ష్మీ, అష్టలక్ష్మీ మహాయాగం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 24): మండలంలోని కొత్తగూడలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ సత్య సూర్యనారాయణ వాసవి రామాలింగేశ్వర అంజనేయ స్వామి దేవస్థానంలో పవిత్రమైన శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఐశ్వర్యలక్ష్మీ, అష్ట లక్ష్మీ మహాయాగం, లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవస్థాన నిర్మాణ కమిటీ తెలిపారు. శ్రీమాత చండి ఉపాసకులు రేవళ్ళి రాజు శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 6 గంటల నుండి 8:30 గంటల వరకు మహిళలచే లక్ష కుంకుమార్చన, ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఐశ్వర్యలక్ష్మీ, అష్ట లక్ష్మీ మహాయాగం ఉంటుందని,1 గంటలకు మహా పూర్ణాహుతి జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పవిత్రమైన కార్యంలో పాల్గొని ఆ భగవంతుని కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 24): తెలంగాణలో ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారికి పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఓ ప్రకటనలో తెలుపుతూ...సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి ఆగస్టు 10 లబ్దిదారులకు అందజేయనున్నట్లు కప్పాటి పేర్కొన్నారు. చాళ్ల ఏళ్ల తర్వాత ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.రేషన్ కార్డులతో పాటు కొత్తగా పేర్లను జోడించడంతో కుటుంబ సభ్యులు రేషన్ కార్డులో నమోదు అవుతారన్నారు. వీటితో పాటు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ రూ.5 వందలకే వంట గ్యాస్ లిండర్ వంటి అనేక సంక్షేమ పథకాలు లబ్దిదారులకు చేకూరుతున్నాయని పాండురంగారెడ్డి తెలిపారు.

## కేశంపేటలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 24): భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను కేశంపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో నాయకులు కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కేటీఆర్ నూరేళ్ళు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట పీఏసీఎస్ చైర్మెన్ గంద్ర జగదీశ్వర్‌గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌గౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, సత్యనారాయణ, దశరత్, రామస్వామి, రమేష్‌యాదవ్, భైకని శేఖర్, గంజాయి ధశరత్, మురళీమోహన్, దేవుజా, గోపాల్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి

**ఆర్ఐకి వినతి పత్రం అందజేత**



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 24): ఉద్యోగ, ఉపాద్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాద్యాయ సంఘాల పోరాట కమిటీ ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. గురువారం యుఎస్‌పిసి నాయకులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ రోజాకు అందించారు. ఉద్యోగస్థులకు సంబంధించి అన్ని క్యాడర్లలో బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. జీహెచ్ఎంఏ, ఎస్ఏ, పిఎస్ హెచ్ఎం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయడంతో పాటుగా జీవో నెంబరు 45 ని సవరించాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాద్యాయులు ఉండే విదంగా 40 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టులకు అనుగుణంగా ఉపాద్యాయ పోస్టులు నియమించాలని కోరారు. రిటైర్మెంట్ తరువాత వచ్చే పెన్షనర్స్ బెనిఫిట్ విడుదల, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌కు ఏకీకృత సర్వీస్ నిబంధనలు రూపోందించి డిఈవో, డిప్యూటి డీఈవో, ఎంఈవో పోస్టులు, బీఎడ్ కళాశాలలో అద్యాపక పోస్టుల నియామకాలు చేపట్టాలని కోరారు. ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ డీఈవో పోస్టులను నియమించాలని అదేవిదంగా నూతనంగా ఏర్పడిన మండలాల్లో ఎంఈవో పోస్టులను పూర్తిగా భర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్‌సి నాయకులు వెంకటయ్య, నర్సింహులు గౌడ్, శంకర్, కృష్ణయ్య, రవీంద్రనాథ్, సత్యం, చంద్రశేఖర్, శివరాములు, తిరుమలయ్య పాల్గొన్నారు.

## మణికొండలో కెటిఆర్ పుట్టిన రోజు వేడుకలు





మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 24): బిఆర్ ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు సంద ర్భంగా మణికొండ మున్సి పల్‌లోని నాయ కులు, కార్య కర్తలు కలిసి కేక్ కట్ చేసి, అన్నదానం కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తె లుపుతూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం బాలాజీనగర్‌లో గల న ల్లపోచమ్మ దేవాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి వేద మంత్రాల నడుమ అమ్మవారికి అభిషేకం నిర్వహించి కేటిఆర్ ఆయూర్ ఆరోగ్యాలతో ఉండాలని కొరారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాళ్లు, పార్టీ అభిమానులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు సైతం తడి పొడి చెత్త పై అవగాహన ఉండాలి

**నార్సింగి మున్సిపల్ కమిషనర్**



గండిపేట్, మేజర్ న్యూస్ ( జులై 24)చిన్నారులకు సైతం తడి పొడి చెత్త పై అవగాహన ఉండాలని నార్సింగి మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. గురువారం కమిషనర్ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా నార్సింగి లో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలకి తడిచేత పొడిచేత పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు సుష్మ, రాజశ్రీ, గణేష్, సంప్రీత్, శ్యామ్ గౌడ్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్‌యూటీఎఫ్ నాయకులు
- డిప్యూటి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత



మంచాల, మేజర్ న్యూస్ (జులై 24) : విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ్, మండల అధ్యక్షులు ఎండీ అజ్మత్ ఖాన్ అన్నారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో గురువారం డిప్యూటి తహసీల్దార్ ఎండీ అర్షద్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 25ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించడంతో పాటు, కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలన్నారు. జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు తపరిష్కరించకపోతే దశలవారీగా ధర్నాలు, ర్యాలీలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి తుల్జారామ్, ఉపాధ్యక్షులు మండల యాదయ్య, ఫిజికల్ డైరెక్టర్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# కన్నతండ్రిని కడ తెర్చిన కసాయి కొడుకు అరెస్ట్, రిమాండ్

## వివరాలు వెల్లడించిన డిఎస్పి బాల కృష్ణ రెడ్డీ, సీఐ నగేష్లు


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ అధికారులు

తాండూరు/ పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 24)ః మేజర్ న్యూస్ :(జూలై 24)తాండూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని పెద్దేముల్ మండలం గొట్లపల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం సొంత తండ్రిని కడ తెర్చిన కసాయి కొడుకును ఎట్టకేలకు గురువారం నాడు పోలీస్ లు పట్టుకొని రిమాండ్ కు తరలించారు. ఇందుకు సంబందించిన వివరాలను గురువారం నాడు తాండూరు డిఎస్పి కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి బాల కృష్ణ రెడ్డీ, తాండూరు రూరల్ సీఐ నగేష్ లు వెల్లడించారు , గొట్లపల్లి గ్రామానికి చెందిన తలారి రవి అనే యువకుడు మద్యం మత్తులో ఈ నెల 23వ తేదీన బుధవారం నాడు మధ్యాహ్నం ఇంట్లో ఉన్న తన తండ్రి హనుమంతు తో గొడవ పడి సుత్య తో తీవ్రంగా కొట్టి హత్య చేసాడు నింది తుని భార్య ఐదు ఏళ్ల క్రితం చనిపోహింది. అప్పటి నుండి పూర్తిగా మద్యంకు బానిసగా మారడు. రవికి నాలుగురు అన్నదమ్ములు ఉన్నారు. వారికి తన తండ్రి తనకు ఉన్న ఆస్థిలో ఒక్కొక్కరికి ఎకరం భూమి చొప్పున పట్టా చేసాడు. తనకు కూడా మిగిలిన భూమి పట్టా చేయాలి అని కోరడంతో తరచుగా గొడవలు జరుగుతుండే వీ. తాగుడుకు అలవాటు పడ్డ రవికి భూమి పట్టాచేకుండా ఆయన కొడుకుకు పట్టా చేయాలి అని హత్యకు గురైన హనుమంతు ముందు చూపుతో వ్యవహారించడు. ఇదేమి పట్టించుకోకుండా రవి తండ్రిని గట్టిగా సుత్యతో కొట్టడంతో మృతి చెందాడు. తండ్రిని చంపినా తర్వాత రవి అదే గ్రామానికి చెందిన సురేష్ ఫోన్ తీసుకొని తన తండ్రిని చంపాను అని 100డైల్ కు ఫోన్ చేసి పారిపోయాడు మృతుని భార్య నర్సమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు రవి నీ గురువారం నాడు పట్టుకొని అరెస్ట్ చేసి, తాండూరు న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టగా రిమాండ్ కు తరలించినట్లు డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డీ. సీఐ నగేష్ లు తెలిపారు ఈ కేసులో చక చక్యంగా వ్యవహారి ంచిన పెద్దేముల్ ఎస్ఐతో పాటు క్రైం సిబ్బంది దస్తప్ప, ప్రతాప్ సింగ్, నర్సిములు, మాసయ్య, మురళీ, తదితరులను డిఎస్పి బాల కృష్ణ రెడ్డీ. సీఐ నగేష్ లు. అభినందించి రివా ర్డులు అందజేశారు.

# తాండూరుప్లై ఓవర్ బ్రిడ్జి పై మళ్ళీ భారీగా ట్రాఫిక్ జామ్...

- ముందే ఏడాతేరిపి లేని వర్షం, దానికి తోడుగా జామ్.. జామ్..
- తరచుగా ఇదే ఘోష, ఇదే దుస్థితి
- మేల్కొని అధికారులు, పాలకులు నీతులు చెప్పే ప్రభుత్వపెద్దలు ఎక్కడ ..
- సమస్యలపై నోరు మెదపని బిఆర్ఎస్, బీజేపీ, తదితర పార్టీలు



తాండూరులో తరచుగా జరుగుతున్న ట్రాఫిక్ జామ్.

తాండూరు ,మేజర్ న్యూస్ (జూలై 24):వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని తాండూరు... మహబూబ్ నగర్ రూట్ లో ఉన్న ప్లై ఓవర్ బ్రిడ్జి పై గురువారం నాడు మళ్ళీ భారీగా ట్రాఫిక్ జామ్ జామ్ అయ్యింది. ఉదయం పూట ట్రాఫిక్ జామ్ కావడం తో ఆ రూట్ లో వెళ్లే వివిధ వాహనాల దారులు, పాఠశాల లు, కళాశాల లకు వెళ్లే వారు, తదితరులు నానా అవస్థలుపడ్డారు ప్లై ఓవర్ బ్రిడ్జి పై ఓ లారీ మొహరించడతో, గంటల తరబడి ట్రాఫిక్ జామ్ కావడం వారి పరిస్థితి ఘోరంగా మారింది. కొందరు వాహనాలను వదిలి తమ తమ కళ్ళకు పనులు చెప్పారు. అర్జెంట్ గా పనులు ఉన్న వారు అలా చేయక తప్పలేదు. ఈ రోడ్డు ప్రధాన రోడ్డు కావడంతో మహబూబ్నగర్, శ్రీశైలం, పరిగి, కొడంగల్, కర్ణాటక రాష్టంలోని కొన్ని ప్రాంతాలతో పాటు తాండూరు నియోజకవర్గం లోని బషీరాబాద్, యాలాల. తదితర ప్రాంతాలకు వెళ్లే వారు ఈ బ్రిడ్జి పైన నుండే వెళ్ళుతుంటారు, బ్రిడ్జి క్రింద రైల్వే ట్రాక్ మార్గం ఉండడంతో ఇక వేరే మార్గం లేదు. ఇది ఒకే మార్గం కావడం తో ఎప్పుడు చూసిన రోడ్డు బాగా రద్దిగా ఉంటుంది.

ఏదైనా వాహనం మొహారిస్తే ఇదే దుస్థితి నెలకొంటుంది. కొన్ని రోజుల క్రితం కూడా ఒక్క ట్రాక్టర్ కు చెందిన వ్యక్తి నడి రోడ్డు పై న ట్రాక్టర్ ట్రాలీ నీ వదిలి పోవడంతో ఇదే దుస్థితి నెలకొంది. వాహనాల సంఖ్యపెచ్చు పెరిగి పోవడం. బ్రిడ్జి చిన్నది కావడం తో తరచుగా ఇదే పరిస్థితి నెలకొంటుంది. ముందే ఏడాతేరిపి లేని వానలు, తరచుగా ట్రాఫిక్ జామ్ తో ప్రజలు శాపనార్తలు పెడుతున్నారు. తరచుగా ట్రాఫిక్ జామ్ అవుతున్న ఇక్కడ పర్మనెంట్ గా ఒక్క ట్రాఫిక్ పోలీస్ ను పెట్టవా ల్సి ఉన్న ఎవరు పట్టించుకోవడం లేదు. స్థానిక ఎమ్మెల్యే. ప్రభుత్వచీఫ్ విఫ్. మాజీ ఎమ్మెల్యే.

తదితరపార్టీల నేతలకు ఈ సమస్య ప్రతి నిత్యం కనిపిస్తున్న పరిస్కార చర్యలు లేవు అని పలువురు అంటున్నారు. ప్రజా సమస్య లపై పోరాటం చేస్తున్నాం అని గొప్పలు చెప్పుకునే బి ఆర్ ఎస్ పార్టీ, బీజేపీ పార్టీ, లతో పాటు ఇతర పార్టీలు ప్రజా సంఘాలు. నోరు మెదపక పోవడం, వారి జూట కోరు మాటలకూ నిదర్శనం అని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వపెద్దలు మేల్కొని పరిస్కారమార్గం వెతుకలి అని పలువురు కోరుతున్నారు.

# టీబీ రోగులకు పోషకాహార కిట్లు అందజేత

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితా దేవి



కిట్లను అందజేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. లలితా దేవి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జులై 24)ః వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో జిల్లాలో టీబీ వ్యాధికి చికిత్స పొందుతున్న 30 మంది టీబీ రోగులకు జిల్లా ఫార్మసిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వారి సహకారంతో పోషకాహార కిట్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. లలితా దేవి తెలిపారు. ఈ 30 మంది టిబి వ్యాధి గ్రస్తులకు ప్రతి నెలకు ఒకసారి నెలకు సరిపడా అధిక పోషక విలువలు కలిగిన గుడ్లు, నూనె, బెల్లము, కందిపప్పు, పల్లీలు మరియు ఖర్జూర పండ్లతో కూడిన పోషకాహార కిట్ ను ఆరు నెలల పాటు అందించడానికి ఫార్మసిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేష న్ వారు ముందుకు వచ్చారని ఆ సందర్భంగా మొదటి నెల సరుకులను నేడు అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రసు తలందరూ కూడా క్రమం తప్పకుండా మందులు వాడుతూ వైద్యులు సూచించిన విధంగా ఫాలో అప్ సేవలు పొందుతూ మంచి పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకున్నట్లయితే టీబీ నయమవుతుందని తెలిపారు. ఈ వ్యాధి గాలి ద్వారా గాని , దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు తుంపర్ల ద్వారా వ్యాప్తి చెందుతుంది కాబట్టి టీబీ వ్యాధిగ్రస్తులు నోటికి చేతి రుమాలు అడ్డం పెట్టుకొని దగ్గడం తుమ్మడం చేయాలని అంతేగాక కుటుంబంలో చిన్న పిల్లలు మరియు మిగతా కుటుంబ సభ్యులకు వ్యాధి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, డిప్యూటీ డిఎంఎచ్ఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు ఫార్మసిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# దళిత బహుజనుల సమస్యలపై సమావేశం



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 24 ): కొడంగల్ పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో గురువారం దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంసాయిలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు, దళిత బహుజనుల భూ సమస్య లు, కార్పోరేట్ విద్యాసంస్థలు తదితర వాటిపై చర్చించారు. దళిత బహుజనుల సమస్యల సాధన కోసం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల సంఘం రేఖ, డీబీఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్, ప్రధాన కార్యదర్శి నర్సి ములు, కోషాధికారి నర్సిములు, ఎస్సీ, ఎస్టీ, మానిటరింగ్ సభ్యుడు కె.దస్తప్ప, బాల్రాజ్, చిన్నయ్య, వెంకటయ్య, శ్రీనివాస్, దస్తయ్య, వెంకటయ్య, మదర మ్మ, రాములమ్మ, సాయమ్మ, జగన్మాత, బందెయ్య తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక

## డిఈఓ రేణుకాదేవి



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 24)ః జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులను ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రకటన ఇవ్వడం జరిగిందని డిఈఓ రేణుకాదేవి పేర్కొన్నారు. అర్హతలు కలిగిన మహిళ అభ్యర్థులు పై పోస్టులకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన అభ్యర్థులలో మెరిట్ మరియు రోస్టర్ ఆధారంగా 1:3 లిస్టులను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆ లిస్టులను సరిచూసుకొని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తేది: 26.07.2025 సాయంత్రం 4 గంటల వరకు జిల్లా విద్యాశాఖాధి కారి కార్యాలయం, వికారాబాద్ లో సమర్పించాలని ఆమె తెలిపారు.

# గ్రామ పాలనా అధికారుల పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 24)ః జిల్లాలో గ్రామ పాలనా అధికారుల పరీక్షల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాటు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారము తన చాంబర్ లో సంబంధిత అధికారులతో గ్రామా పాలనా అధికారుల. మరియు లైసెన్స్ సర్వేల పరీక్షల నిర్వహణ పై సమావేశము నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, జిల్లాలో జూలై 27 నాడు ఆదివారము జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల (బాలుర ) వికారాబాద్ నందు జిపిఓ అభ్యర్థులు 83మంది మరియు లైసెన్సుడు సర్వేయర్ల అభ్యర్థులు 139 మంది అభ్యర్థులకు పరీక్ష నిర్వహించబడుతుందనీ, జిపిఓ పరీక్షా సమయంఉదయం 10. 00గంటల నుండి మద్యాహ్నం 1.00 గంటల వరకు మరియు లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్ష ఉదయం 10. 00 గంటల నుండి మధ్యాహ్నం 1. 00 వరకు మొదటి పరీక్ష మధ్యాహ్నం 2. 00 గంటల నుండి 5.00 వరకు రెండవ పరీక్ష ఉంటుందని. పరీక్షకు గంట ముందే రావాలని, ఎలాంటి పొరపాట్లు జరుగ కుండ పరీక్ష నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలని, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశములో, సుపరిన్డెన్టెంట్ నేమత్ హాలి, తహసిల్దార్ లక్ష్మి నారాయణ, మరియు దీపక్ ,మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, డి ఎం హెచ్ ఓ, లలితా దేవి, ఇన్స్పెక్టర్ భీమ కుమార్, ఇడిఎం మహమూద్, మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఔదార్యాన్ని చాటిన మాజీ జడ్పిటిసి విశాలశ్రావణ్‌రెడ్డి

## - ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ సీసీ కెమెరాలు ఏర్పాటు





కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 24): తన స్వంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోలార్ కెమెరాలను ఏర్పాటు చేయించి ఔదార్యాన్ని చాటుకున్నారు కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి. కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థునులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీసీ కెమెరాలతో పర్యవేక్షించవచ్చని, అదే ఉద్దేశంతో కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. అధేవిధంగా భైర్కాన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో దాతల సహాయంతో పోలీసులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. మాజీ సర్పంచ్ రూప్లానాయక్, కాంగ్రెస్ నాయకుడు అంజయ్యల సహాకారంతో కెమెరాలను ఏర్పాటు చేసినట్లు కానిస్టేబుల్ అశోక్‌రెడ్డి తెలిపారు.

# అచ్యుతానందన్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

## లోయపల్లి సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి ఊరుపక్క లింగం



మంచాల, మేజర్ న్యూస్ (జులై 24) : ప్రజా ఉద్యమాల స్ఫూర్తి ప్రధాత, విప్లవ జ్యోతి, కామ్రేడ్ విఎస్ అచ్యుతానందన్ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని సీపీఎం లోయపల్లి గ్రామశాఖ కార్యదర్శి ఊరుపక్క లింగం అన్నారు. బుధవారం రాత్రి లోయపల్లిలో కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఊరుపక్క లింగం మాట్లాడుతూ.. కేరళ కమ్యూనిస్టు ఉద్యమంలో అభివృద్ధిలో ఆటుపోట్లు అన్నింటినీ దగ్గరగా చూసిన యోధుడన్నారు. తుది శ్వాస వరకు సాధారణ జీవితం గడిపారన్నారు. దేశ రాజకీయాల్లో మచ్చలేని మహానేత విఎస్ అన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన జీవితం అనేక తరాలకు ప్రేరణగా నిలుస్తుంది అన్నారు. ఆయన ఆదర్శాలను పాటిస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోడెగా రాములు, ఊరుపక్క యాదయ్య, నాయకులు ఈరమల్ల శేఖర్, పొదిలా లక్ష్మణ్, దోసపాటి సాయి, ఈరటి నవీన్, ముఖం నితిన్, గణేష్, బాలస్వామి, రాజేష్, వెంకి తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలి

## -యువనాయకులు గణపురం తరుణ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 24) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ యువనాయకులు గణపురం తరుణ్ అన్నారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ.... యువతను రాజకీయాల్లో ప్రోత్సాహించేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువజన కాంగ్రెస్ నాయకులు తమవంతు పాత్ర పోషించారన్నారు. గ్రామీణ ప్రాంతాలోని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో, పార్టీ చేసిన వివిధ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి యువజన కాంగ్రెస్ నాయకులు నిరంతరం శ్రమించారన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ విభాగం నాయకులు చేస్తున్న ప్రచార కార్యక్రమాలు పార్టీని బలోపేతం చేయడానికి దోహదపడ్డాయని తెలిపారు. పార్టీలో కష్టపడ్డా యూత్ కాంగ్రెస్ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు ఇవ్వాలని కోరారు.

# మాడ్గులలో ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 24): మాడ్గుల మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గౌని లాలయ్యగౌడ్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి కేటిఆర్ జన్మదిన కేక్‌ను కట్‌చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్‌లు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వహాయంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని, తండ్రి అడుగుజాడల్లో ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాబోవు రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె పవన్‌కుమార్‌రెడ్డి, చంద్రాయన్‌పల్లి మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏ.పి జంగయ్య, సుద్ధపల్లి మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య, నాగిల్ల మాజీ వార్డుసభ్యులు పులికంటి మహేష్, ఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, నాగిల్ల బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య, బిఆర్ఎస్ నాయకులు భట్టు ధర్మారెడ్డి, రెడ్డిరెడ్డి కృష్ణారెడ్డి, పాలకూర్ల రాజుగౌడ్, బండారు బ్రహ్మంగౌడ్, సత్తూరి వెంకటయ్యగౌడ్, కలకొండ శ్రీను, నేనావత్ దస్రునాయక్, బిఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి పబ్బు శ్రీనివాస్‌గౌడ్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం...

## -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి - గత పది లలో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా నిలిపిన ఘనత - బిఆర్ఎస్ పార్టీకే సాధ్యమైంది : వెంకట్ రెడ్డి





మొయినాబాద్ మేజర్ న్యూస్( జూలై 24) తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దారడి కృష్ణారెడ్డి అన్నారు గురువారం టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పుట్టిన పార్టీ తెలంగాణ తెచ్చిన పార్టీ గత పది సంవత్సరాలగా అధికారంలో ఉండి దేశానికి తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా అభివృద్ధి చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని అన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దివాలా తీసింది ఏదేవ చేశారు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజలను మోసం చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముదిగొండ రవి యాదవ్ షాబాద్ ప్రవీణ్ కొత్తపల్లి తిరుపతిరెడ్డి ఆంజనేయులు గౌడ్ నరసింహా గౌడ్ వడ్డే రాజు రామ్ చందర్ ప్రభాకర్ రెడ్డి సాయిపాల్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించిన బిజిఎంసి బిఆర్ఎస్ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 24) బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోల నాగరాజ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, రాముడు యాదవ్, వెంకటేష్, గాజుల చంద్రశేఖర్, శాంతి కుమార్, శాంతాబాయి తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరైనా పనులు ప్రారంభించరా?

## మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ



మంచాల, మేజర్ న్యూస్ (జులై 24) : బండలేమూర్, పొర్లగడ్డ తండా రోడ్డు మరమ్మతుల కోసం 5నెలల క్రితం నిధులు మంజూరైన నేటికి పనులు ప్రారంభించరా అని మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ అధికారులను ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం కురుస్తున్న వర్షాలకు రోడ్డు శిథిలావస్థకు చేరి గుంతలమయం కావడంతో రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరగా రూ. 15 లక్షలు మంజూరు అయినట్లు కృష్ణ తెలిపారు. అయినా నేటికి రోడ్డుకు మరమ్మతులు చేపట్టకపోవడంతో ఆర్టీసీ బస్సును కూడా నిలిపివేశారని, దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టేందుకు కృషి చేయాలన్నారు.

# రావిర్యాల వాగుకు ముల్ల కంప వేస్తున్న స్థానిక ఎస్ ఐ. వెంకటేశ్



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:24): మండల పరిధిలోని గుల్టం పల్లి ఊర చెరువు జోరుగా అలుగు పారుతున్న వాగు రావిర్య ల నుండి భారీ గా వాగు ప్రవాయించడం తో స్థానిక ఎస్ ఐ. విజయ్ ఆదేశాల మేరకు స్థానిక అడిషనల్ ఎస్ ఐ. వెంకటేశ్ ఆధ్వర్యములో ఆ వాగు అవతల వైపు ఇవతల వైపు కంప వేస్తున్న దృశ్యం. ఎస్ ఐ. వెంకటేశ్ మాట్లాడుతూ ఈ రోజు చౌదరి గూడెం సంతకొరకు వెళ్లే ప్రయాణికులకు ఈ వాగు గుండా ఎవరు వెళ్లకూడదని ఆయన అవగాహన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ఏ టైమ్ లో వాగు ఉధృతంగా ప్రవ ఇస్తుందో ఎవ్వరికీ తెలియదు అని వెంకటేశ్ తెలిపారు. ఇంకా ఏడుచేరువు కూడా అలుగు వెళ్తలేదు. చెరువు కూడా అలుగు పారు తే ఈ రోడ్డు నుండి వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూస్తున్నామని ఎస్ ఐ. వెంకటేశ్ తెలిపారు. ముందుజాగ్రత్తగా కంప వేస్తున్న వేస్తున్నామని ఆయన తెలిపారు.

# ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ప్రభుత్వ లక్ష్యం

- బస్తీల్లోనే జి+3 గృహాలు
- అవకాశాన్ని వినియోగించుకోండి
- హౌసింగ్ ఎండి గౌతం



కూకట్పల్లి పరిధిలోని కాలనీలలో పర్యటిస్తున్న హౌసింగ్ ఎండీ..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 24):** పట్టణ ప్రాంత బస్తీల్లో నివసిస్తున్న పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు, ప్రతి అర్హుడికి సురక్షితమైన పక్కా ఇంటి వసతిని కల్పించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి.గౌతం స్పష్టం చేశారు. గురువారం ఆయన కూకట్పల్లి పరిధిలోని ఇందిరానగర్, ఎన్టీఆర్ నగర్, మూసాపేట్ చిత్తారమ్మ బస్తీ, వడ్డెరబస్తీల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. "మురికివాడల్లో అనారోగ్యకర పరిస్థితుల్లో గుడిసెలు, షెడ్డుల్లో జీవనం సాగిస్తున్న పేదలకు జి+3 విధానంలో, తాము ప్రస్తుతం నివసిస్తున్న ప్రదేశంలోనే మంచి వసతులతో ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే ప్రణాళికను ప్రభుత్వం రూపొందించిందని" ఆయన వివరించారు.బస్తీ వాసులందరూ ఒకే తాటిపైకి వచ్చి, పథకానికి సహకరిస్తే మాత్రమే ప్రణాళిక విజయవంతమవుతుందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా, ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తహశీల్దార్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్లను ఆదేశించారు.

**తాత్కాలిక వసతి ఏర్పాటు అంశంపై సానుకూలంగా స్పందన:**

"ప్రస్తుతం గుడిసెలు లేదా చిన్న ఇళ్లు తొలగించి కొత్త ఇళ్లు కట్టేంతవరకు తాము ఎక్కడ ఉండాలన్న ప్రశ్నకు ప్రభుత్వం తాత్కాలిక వసతులపై ఆలోచిస్తోంది. అయితే, ముందు బస్తీ వాసులందరూ ఒక అభిప్రాయానికి రావాలని" ఎండీ వి.పి.గౌతం పేర్కొన్నారు.

**కేపీహెచ్బీ వేలం ప్లాట్లను పరిశీలించిన హౌసింగ్ ఎండీ:**

ఈ పర్యటనలో భాగంగా కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో త్వరలో బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్న మూడు విలువైన ప్లాట్లను కూడా ఎండీ గౌతం పరిశీలించారు. వాటిలో 2420 చదరపు గజాలు, 4598 చదరపు గజాలు విస్తీర్ణంలో ఉన్న రెండు ప్లాట్లు, అదనంగా 7.8 ఎకరాల ఖాళీ భూమి ఉన్నాయి. ఈ భూములన్నింటికీ హౌసింగ్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసి, ఈ-ఆక్షన్ ద్వారా విక్రయించాలని నిర్ణయించిందని, ఇప్పటికే పలువురు దరఖాస్తులు చేసుకున్నారని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ తెలిపారు.

## పెద్దేముల్ మండలంలో ఎడ తెరపులేని వర్షాలకు ...

# పంట పొలాల్లో చేరిన వర్షం నీరు



పెద్దేముల్ మండలంలో పంట పొలాల్లో చేరిన వర్షం నీరు.

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జులై 24): మూడు రోజుల నుండి పెద్దేముల్ మండలంలో ఎడతెరపు లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కురుస్తున్న వర్షాలకు పంట పోలాల్లో నీరు చేరింది. లోతట్టు ప్రాంత పోలాల నీటిలో మునగడంతో పాటు పంటలు ఎర్రబారుతున్నాయి. పెద్దేముల్ మండలంలోని 30 రెవెన్యూ గ్రామాలల్లో రైతులు పత్తి, కంది పంటలను 80శాతం వరకు అధికంగా సాగుచేశారు.మరి కొంత మంది రైతులు అరటి, చెరుకు, మినుము, పెసర, పసుపుతో పాటు ఇతర పంటలు సాగుచేశారు.ముఖ్యంగా మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు గడ్డ , ఎత్తు భూములతో పాటు చెరుకు పంటలకు ఎంతో లాభం ఉందని పెద్దేముల్, మంబాపూర్, జనగాం, బుద్దారం, తింసాన్పల్లి, ఇందూరు, నర్సాపూర్, గోపాల్పూర్తో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. పంటలకు వర్షాలు సక్రమంగా కురిసిన పంటలకు వేసేందుకు యూరియ ఎరువులు సరిపోను దొరకటం లేదని, మార్కెట్లో అధిక ధరలకు విక్రయాలు చేసిన అక్కడ కూడ అందుబాటుల్లో లేవని పలు గ్రామాల రైతులు అంటున్నారు. వర్షాలు తగ్గె వరకు యూరియ ఎరువులు అందుబాటుల్లో ఉంచాలని పలు గ్రామాల రైతులు వ్యవసాయ శాఖ అధికారులను కోరుతున్నారు. చెరుకు పంటలకు ఎకరాకు సుమారు మూడు నుండి నాలుగు బస్తాలు అవసరం ఉందని, అదే పత్తి, కంది పంటలకు ఎకరాకు రెండు బస్తాలు తప్పకుండ అవసరం ఉంటుందని అధికారులు స్పందించి ఎరువులు అందుబాటుల్లో ఉండేల చుడాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. దానికి తోడు వర్షాలకు ఎర్ర బారిన పంటలకు ఏ మందులు వేయాలి, ఏ మందులు పిచికారి చేయాలి అన్న దానిపై కూడ రైతులు అవగాహణ చేయాలని కోరుతున్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...



**నవాబుపేట,మేజర్ న్యూస్ (జులై 24):** మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దయా కర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ భవిష్యత్తు కోసం నిత్యం శ్రమించే నాయకుడు, యువతకు మార్గదర్శి, తెలంగాణను గ్లోబల్ హబ్గా తీర్చిదిద్దిన దార్శనికుడు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నవాబుపేట మండల అధ్యక్షులు అంతమ్మొల్ల దయాకర్ రెడ్డి తెలపడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో కార్య నిర్వహణ అధ్యక్షులు గణపురం శాంతి కుమార్ మండల ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి, రైతు సంగం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, బి మాణిక్ రెడ్డి ప్రచార కార్యదర్శి, వెంకట్ రెడ్డి ఎస్.సి. సెల్ అధ్యక్షులు :- కావలి రాజు యువజన విభాగం అధ్యక్షులు సంతోష్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు తలరి శేఖర్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి కేకుమార్ కార్యదర్శి ఇబ్రహీం సీనియర్ నాయకు లు ముకుంద రెడ్డి,ప్రసాద్, శీను, భాగయ్య, నగేష్,ఆసిఫ్,రవి, మహమ్మద్, షాబీజ్, వెంకటయ్య, లింగ, పార్టీ కార్యదర్శి మహేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఐ.టి.ఐ. కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం : ప్రిన్సిపాల్ శంకరయ్య

- జులై 22 నుంచి 31 వరకు రెండవ విడత దరఖాస్తుల గడువు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 24):**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఐ.టి.ఐ.లలో 2025-2026 విద్యాసం వత్సరానికి కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ ఐ.టి.ఐ. అల్వాల్ ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ పి. శంకరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

**అల్వాల్ ప్రభుత్వ ఐ.టి.ఐ.లో అందు బాటులో ఉన్న ట్రేడ్స్ ఇవే:** ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్, డ్రాఫ్ట్మన్ (సివిల్), ఫ్యాషన్ డిజైన్ అండ్ టెక్నాలజీ, సోలార్ టెక్నీషియన్ అండ్ ఎలక్ట్రికల్, మానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మానుఫ్యాక్చరింగ్, ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్ (మెకానికల్), అడ్వాన్స్ సీఎన్సీ మ్యాచింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్.

**అర్హత:** పదో తరగతి లేదా ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఆన్లైన్ దరఖాస్తు వెబ్సైట్:** https://iti.telangana.gov.in

**రెండవ విడత దరఖాస్తుల గడువు:** జూలై 22 నుంచి 31, 2025 వరకు.

**వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:** : 98491 88346, 86393 43045, 81858 46115 ప్రవేశ సంబంధిత మరిన్ని వివరాలకు సంబంధిత ఐ.టి.ఐ.లను సంప్రదించవచ్చునని ప్రిన్సిపాల్ శంకరయ్య సూచించారు.

## తాండూరులో ఘనంగా కేటీఆర్ బర్త్ డే వేడుకలు...

### పెద్ద సంఖ్యలో హాజరైన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**తాండూరు,మేజర్ న్యూస్ (జులై 24):** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ మంత్రి ఐన కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం నాడు తాండూరు పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో ఈ బర్త్ డే వేడుకలు జరుపుకున్నారు. ఆ పార్టీ మీడియా అధికార ప్రతినిధి శ్రీ శైల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు ఈ కార్యక్రమంలో బషీరాబాద్, పెద్దేముల్, యాలల, తాండూరు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, (రాజు)కోహీర్ శ్రీనివాస్ యాదవ్, రవీందర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, లతో పార్టీ నేతలు వెంకట్ రెడ్డి, నర్సిములు, శ్రీనివాస్ చారి, రుక్మాపూర్ రమేష్, జనార్దన్ రెడ్డి, రాజప్ప గౌడ్, పొందు రంగా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివ కుమార్, టైలర్ రమేష్, ఇంత్యాజ్ పటేల్, మహిళ కన్వీనర్ శ్రీమతి శకుంతల, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని లలితా దేవి



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జులై 24)** కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని లలితా దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలను నిర్వహించాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆసుపత్రిలో అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రోగులతో మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పరిసరాలను పరిశీలించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్పత్రి యొక్క పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మేడ్చల్ కేఎల్ఆర్ కాలనీలో కల్తీ నూనె దందా జోరు

● సీజైన గోదాం, పట్టుబడిన వాహనం ● ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు






**మేడ్చల్,మేజర్ న్యూస్ (జూలై 24):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కేఎల్ఆర్ కాలనీలో కల్తీ నూనె ముఠా ధనార్జనే ధ్యేయంగా నడడిపిస్తోంది.. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతూ నాణ్యమైన నూనెలతో కలిపి తక్కువ నాణ్యత కలిగిన నూనెను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ దందాపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కన్నెత్తి చూడకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది. గురువారం ఉదయం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్‌కు వచ్చిన సమాచారం మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్తీ నూనె బ్యారెళ్లను తరలిస్తున్న వాహనం పట్టుబడగా, గోదాంను సీజ్ చేసి మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. దీర్ఘకాలంగా ఈ దందా సాగుతున్నప్పటికీ ఫుడ్ సేఫ్టీ విభాగం అప్రమత్తం కాకపోవడం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**తినే ప్రతి పదార్థంలో కల్తీ ప్రమాదం:**
వంట నూనెలతో పాటు పప్పు, ఉప్పు, పాలు వంటి అత్యవసర ఆహార పదార్థాల్లోనూ కల్తీ పెరిగిపోతోంది. తక్కువ ధరలకు దొరికే నూనెను అధిక ధరల నూనెలో కలిపి మోసపూరితంగా విక్రయిస్తున్న దందా కేఎల్ఆర్ కాలనీలో జోరుగా సాగుతోంది. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో ఈ నూనె వినియోగం పెరగడంతో ప్రజల ఆరోగ్యంపై ముప్పు పొంచి ఉంది.

**ఫుడ్ సేఫ్టీ అధికారుల గల్లంతు...?:**
ఇప్పటివరకు మేడ్చల్ పరిధిలో ఫుడ్ సేఫ్టీ శాఖ ఎలాంటి తనిఖీలు నిర్వహించకపోవడం ప్రజల్లో అనుమానాలు పెంచింది. "అసలు మేడ్చల్ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా?" అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. గతంలో మున్సిపల్ శాఖ చికెన్ సెంటర్లపై దాడులు జరిపినప్పటికీ ఫుడ్ సేఫ్టీ అధికారులు కనిపించకపోవడం తమ విధులపై ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు అంటున్నారు.

**దొంగదారిన డబ్బు, నేరం మాత్రం బహిరంగం:**
కల్తీ నూనె దందా వెనుక ఓ ముఠా వ్యవస్థగా పని చేస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజల ఆరోగ్యం కంటే అక్రమ లాభమే ముఖ్యమని భావించే ఈ ముఠాలపై ప్రభుత్వ శాఖలు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

**కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్:**
కల్తీ నూనె విక్రయాలను అరికట్టేందుకు మున్సిపల్ అధికారులు చురుగ్గా స్పందిస్తున్నప్పటికీ జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖ నుండి స్పందన లేకపోవడం బాధాకరమని స్థానికులు అంటున్నారు. ఇకనైనా సంబంధిత శాఖలు చర్యలు తీసుకుని, నిందితులపై కఠినంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

## – చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం



విద్యార్థులతో మాట్లాడుతున్న కమిషనర్

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 24) :** విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ చేవెళ్లలోని టీజీఎంఎస్ బాలికల, ఎస్సీ బాలికల, బీసీ బాలుర, ఎస్సీ బాలుర వసతి గృహాలను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వసతి గృహాల్లో నీటి సమస్య, మౌలిక సదుపాయాలు తదితర సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వసతి గృహాలల్లో విద్యార్థులకు వార్డెన్, సెక్యూరిటీలు అందుబాటులో ఉండాలన్నారు. వారంలో ఒక్కసారి వసతి గృహాలను తనిఖీ చేస్తానని చెప్పారు. వార్డెన్లు వసతి గృహాల్లో లేన్నందున ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

# ఓల్డేజ్ హోమ్‌లో కెటీఆర్ పుట్టిన రోజు వేడుకలు



**మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 24):** బిఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని బిఆర్‌ఎస్‌వి యూత్ ప్రసిడెంట్, ప్రో హెల్త్ మల్టి క్లీనిక్ ఎం.డి. వీరమళ్ల అజయ్‌గౌడ్ ఆద్వర్యంలో ఓల్డేజ్ హోమ్‌లో కేక్ క ట్‌చేసి శుభాకాంక్షలు తెలిపి అనంతరం వారికి పండ్లను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది సాయితేజ, ఆదర్శ, ప్రశాంత్‌తో పాటు పార్టీ అభిమానులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## బీజేపీ రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై24):**

స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ ,స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని అమీర్‌పేట్ గ్రామంలో బిజెపిమండల పార్టీ అధ్యక్షుడు టి యధిష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నిర్వహించినటువంటి విస్తృత స్థాయి సమావేశంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ , జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి పాపారావులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

ప్రధాన మంత్రి మోడీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను అమలు చేయడంలో కాలయాపన చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, వార్డు మెంబెర్స్‌లు, ఏ రిజర్వేషన్ లు వచ్చిన ఎస్టి,ఎస్సి బిసి ,జనరల్‌లలో ప్రతి ఒక్కరు రెడిగా ఉండాలని రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల మాజీ ప్రజా ప్రతినిధులకు, మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల ఇంచార్జి బోసుపల్లి ప్రతాప్ ,కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వా పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మహేశ్వరం మండల ఎన్నికల



సమావేశంలో మాట్లాడుతూన్న స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్

కన్వీనర్ అనంతయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్,మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి అయిల్లా యాదయ్య గౌడ్ ,బీజేవైఎం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కుండే వెంకటేష్ , కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్ ,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్,దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మనోహర్ ,దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మంత్రి ముత్యం , గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ నాయక్ ,గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు పంతు నాయక్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి యాదయ్య, నందిశ్వర్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీజేవైఎం నాయకులు, బూత్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# యాలాల్ వైన్స్ షాపులో అర్థరాత్రి చోరీ

● మద్యం బాటిళ్లు,నగదు ● సీసీ పుటేజీ హార్డ్ డిస్క్ చోరీ




**యాలాల, మేజర్‌న్యూస్(జూలై24)** వైన్స్ షాపులో గుర్తుతెలియని దుండగులు షాపులోకి చొరబడి మద్యం బాటిళ్లతో పాటు నగదును, సీసీ పుటేజీ హార్డ్ డిస్క్ ను కూడా ఎత్తుకుపోయారు.ఈ సంఘటన మండలంలో గురువారం వెలుగులోకి వచ్చింది.మండల కేంద్రంలో ఉన్న మన యాలాల వైన్స్ షాపును కొందరు పార్టునర్లతో నిర్వహిస్తున్నారు.బుధవారం రాత్రి షాపును మూసి వేసి వెళ్లిపోయారు.గురువారం ఉదయం వచ్చి చూసే సరికి షాపులో వస్తువులు చిందర వందరగా పడి ఉన్నాయి.షాపు వెనుక భాగంలో రంధ్రం వేసినట్లు గుర్తించారు.సీసీ పుటేజీ హార్డ్ డిస్క్ కూడా ధ్వంసమై కనిపించింది.షాపులో విలువైన మద్యం బాటిళ్లు,సుమారు 43వేల నగదు,కొంత చిల్లరను కూడా ఎత్తుకుపోయినట్లు గుర్తించారు. సీసీ పుటేజీ వైర్లను కట్ చేసి డీవీఆర్ ను కూడా ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. జరిగిన సంఘటనపై నిర్వహకులు యాలాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు,



# చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

**ఆర్బీఎస్కే సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఆదేశాలు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 24): జిల్లాలోని చిన్నారులు, కిశోరులు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రంగస్థాయిలో చేపడుతున్న ఆర్బీఎస్కే (రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యాక్రమం) ను మరింత బలోపేతం చేయాలని అదనపు కలెక్టర్ రాధికా గుప్తా సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు.పిల్లల ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించేందుకు కార్యాచరణను ముమ్మరం చేయాలని ఆమె పేర్కొన్నారు. ఫీల్డ్ స్థాయిలో జరుగుతున్న ఆరోగ్య పరీక్షలు, వైద్య శిబిరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, ప్రతి చిన్నారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. స్కూల్ హెల్త్ చెకప్‌లు, కంటి పరీక్షలు, వికాస ఆలస్యం గుర్తింపు వంటి అంశాల్లో నిరంతర అనుసరణ, మెరుగైన వైద్యం, సమర్థవంతమైన ఫాలోఅప్ ప్రక్రియల అవసరాన్ని ఆమె స్పష్టం చేశారు.



ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారిణి డా. సి. ఉమా గౌరి, జిల్లాలో పని చేస్తున్న ఆర్బీఎస్కే టీమ్‌ల నిర్మాణం, విధులు, రోజువారీ కార్యాచరణ గురించి సమగ్రమైన నివేదికను సమర్పించారు. ఆంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య స్క్రీనింగ్, కంటి పరీక్షలు, వికాస సమస్యల గుర్తింపు తదితర అంశాలపై సమీక్ష జరిగింది. నిలోఫర్ ఆసుపత్రిలోని జిల్లా ప్రారంభ దశ వైద్య సహాయ కేంద్రం కు రిఫర్ అయిన కేసుల సంఖ్య, చికిత్స పొందుతున్న బాలల వివరాలు, ఫాలోఅప్ ప్రక్రియలను అధికారులు వివరించారు.

ఈ సమీక్షలో కీసర, మల్కాజిగిరి డివిజన్ల డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు డా. శోభా, డా. సత్యవతి, జిల్లా టీకా అధికారి డా. వి. కౌశిక్, ఆర్బీఎస్కే టీమ్ సభ్యులు, వైద్యాధికారులు, ఫార్మసిస్టులు,ఏ ఎన్ ఎం లు పాల్గొన్నారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న అనుభవాలు, సవాళ్లను పంచుకుంటూ, సమన్వయంతో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండేలా అన్ని విభాగాలు సమిష్టిగా కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు.

# నేటితరం రాజకీయ నాయకులకు కేటీఆర్ ఆదర్శం...

**మాజీ సర్పంచ్ జాం రవి**



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జులై 24):** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపిన మాజీ మంత్రి కేటీఆర్ నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడని మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ జాం రవి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు గురువారం మూడు చింతలపల్లి పురపాలక సంఘం జగన్ గూడ గ్రామంలోన మానసిక వికలాంగుల (హెూమ్ పర్ డిజిబుల్) ఆశ్రమంలో కేక్ కట్ చేసి అరటి పండ్లు, కేకు ను ఆశ్రమంలో ఉన్నవారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మూడు చింతల పల్లి పురపాలక సంఘం బీఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి టి. అనిల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, నాయకులు వి. మురళి గౌడ్,యంజాల రవీందర్ రెడ్డి, సర్వన్, రాజీ గళ్ళ నవీన్, భూమేష్ గౌడ్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు ఆదరణగా మెడిసిటీ సేవలు

- **లాభాపేక్ష లేకుండా అత్యాధునిక వైద్యం అందుబాటులోకి ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత శస్త్రచికిత్సలు, మందులు అందిస్తున్న షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్**



మాట్లాడుతున్న మెడిసిటీ ఫౌండేషన్ అధ్యక్షుడు..

**మేడ్చల్,మేజర్ న్యూస్ జూలై 24):**
ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ గ్రామపంచాయతీలో గల షేర్ మెడిసిటీ మెడికల్ ఇన్స్టిట్యూట్, సామాన్యులకు నాణ్యతతో కూడిన ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యంగా ముందంజ వేస్తోంది. లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్న ఈ సంస్థ, పలు రకాల ఉచిత వైద్య సేవలు, తక్కువ ధరలలో పరీక్షలు, చికిత్సలు అందిస్తూ ప్రజలకు మేలు చేకూరుస్తోంది.

**లక్ష్యాన్ని ప్రకటించిన ఫౌండేషన్ అధ్యక్షుడు:**
"సామాన్యులకు అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించడమే షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ ముఖ్య లక్ష్యం," అని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ స్పష్టం చేశారు. "పేదల కోసం ఉచితంగా శస్త్రచికిత్సలు, పరీక్షలు నిర్వహించడమే కాకుండా, అవసరమైన మందులు కూడా ఉచితంగా లేదా రాయితీ ధరలలో అందిస్తున్నాం," అని చెప్పారు. ఫౌండేషన్ నాలుగు దశాబ్దాల ప్రయాణంలో అనేక మైలు రాళ్లు దాటిందని, వ్యవస్థాపకుల ఉద్దేశాన్ని నెరవేర్చేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు.

**సూపర్ స్పెషాలిటీ విభాగాలతో షేర్ మెడిసిటీ:**
హాస్పిటల్ డైరెక్టర్ డా. సి. గీత మాట్లాడుతూ, హాస్పిటల్‌లో కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, న్యూరో, గ్యాస్ట్రో ఎంట్రాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ విభాగాలు అమలులో ఉన్నాయని వివరించారు. ఇటీవల ఆరోగ్యశ్రీ పథకం కోసం ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని పేర్కొన్నారు. మేడ్చల్, శామీర్‌పేట మండలాల ఆరోగ్యశ్రీ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**డయాలసిస్, డీ-అడిక్షన్ కేంద్రాలు కూడా:**
ఆరోగ్యశ్రీ లబ్ధిదారుల కోసం ప్రత్యేక డయాలసిస్ కేంద్రం, అలాగే సైకాలజిస్టుల పర్యవేక్షణలో డీ-అడిక్షన్ కేంద్రం కూడా హాస్పిటల్‌లో ఏర్పాటు చేసినట్టు ఆమె వెల్లడించారు.

**గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు:**
ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ డా. దేవేంద్ర సింగ్ నేగి మాట్లాడుతూ, శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలో గ్రామీణ ఆరోగ్య కేంద్రం, మేడ్చల్ పట్టణంలోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పట్టణ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి రోజూ నిపుణులైన వైద్యుల ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. అవసరమైన రోగులను మెడిసిటీకి రిఫర్ చేస్తున్నామని వివరించారు.

**గ్రామాల్లో సేవా కార్యక్రమాలు:**
2022 నుంచే హాస్పిటల్ లో శిక్షణ పొందుతున్న వైద్యులు ప్రతినెల గ్రామాలను సందర్శించి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించే ప్రత్యక్ష సేవా కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.

# ఇంటి ఇంటికీ మొక్కలు

- **స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్‌కు ఉత్తమ స్పందన**
- **వన మహెూత్సవం సందర్భంగా మొక్కల పంపిణీ తెలంగాణ రైసింగ్లో భాగంగా మహిళా ఉత్పత్తులకు ప్రోత్సాహం**



వన మహెూత్సవంలో భాగంగా..మొక్కలు పంపిణీ చేస్తున్న కమిషనర్..

**మేడ్చల్,మేజర్ న్యూస్ (జూలై 24):**
మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో వన మహెూత్సవం కార్యక్రమం సందర్భంగా ఇంటి ఇంటికీ మొక్కల పంపిణీ నిర్వహించారు. మొత్తం 23 వార్డుల్లో మొక్కల పంపిణీ జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైసింగ్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఫెస్టివల్‌లో మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించి, విక్రయించారు. నగర ప్రజలు మంచి స్పందన చూపి, మహిళా ఉత్పత్తులకు ప్రోత్సాహం కల్పించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి, మెప్మా ఇంచార్జి టీఎంసీ నరేష్, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎరువుల షాపుల్లో నిబంధనలు తప్పనిసరి

**: జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ**

- **ధరల పట్టిక-స్టాక్ బోర్డు తప్పనిసరి, అధిక ధరలకు ఎరువుల అమ్మకాలపై కఠిన చర్యలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 24):**
జిల్లాలోని ఎరువు డీలర్లు వ్యవసాయ శాఖ నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారిణి కె.చంద్రకళ ఆదేశించారు. రైతులకు ఎలాంటి భారం లేకుండా నిబంధనల మేరకు సరసమైన ధరలకు ఎరువులు అందాలని ఆమె పేర్కొన్నారు. వ్యాపారులు తమ షాపులను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాల్సిందేనన్నారు.

**వివరాలు తెలియజేయాలి:**
ప్రతి వ్యాపారి తన లైసెన్సు, గోదాం వివరాలు, షాపు స్థానిక సమాచారం తదితర విషయాలను మండల వ్యవసాయ అధికారికి తప్పనిసరిగా తెలియజేయాలని సూచించారు. వ్యాపారంలో మార్పులు వచ్చిన ప్రతిసారీ సమాచారం అందించాలన్నారు.

**ధరల పట్టిక - రైతులకు హక్కు:**
ప్రతి షాపులో ఎరువుల ధరల పట్టికను కనిపించేలా ప్రదర్శించాలి. కంపెనీ పేరు, ఉత్పత్తి రకం, బరువు, ఎంఆర్‌పీ వివరాలు ఉండాలి. ధరలు తేటతెల్లంగా చూపించకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



**స్టాక్ బోర్డు నిర్వహణ:**
ఓపెనింగ్, సేల్స్, క్లోజింగ్ స్టాక్‌ను ప్రదర్శించే బోర్డు షాపులో ముందుభాగానే ఉండాలన్నారు. రోజూ బోర్డును నవీకరించాలి.ఎంఆర్‌పీ కంటే అధికంగా ఎరువులు విక్రయించినట్లయితే నేరుగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. "రైతులను మోసం చేసే ఎరువు డీలర్లపై సహనం ఉండదు," అని ఆమె హెచ్చరించారు.

**తనిఖీలు తీవ్రం:**
మండల వ్యవసాయ అధికారులు రోజూ డీలర్ల షాపులను తనిఖీ చేయాలని, రిజిస్టర్లు, బిల్లులు, స్టాక్ వివరాలను పరిశీలించాలని చంద్రకళ ఆదేశించారు.

# గ్రామ పాలన అధికారుల పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి

- **అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**
- **కూకట్‌పల్లిలో ఈ నెల 27న పరీక్ష**
- **జిల్లాలో 55 మంది అభ్యర్థులు హాజరు**



అధికారుల సమీక్షలో అదనపు కలెక్టర్..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 24):**
గ్రామ పాలన అధికారి పదవికి ప్రమోషన్‌కు సంబంధించిన పరీక్షను సజావుగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 27న కూకట్‌పల్లిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కేంద్రంగా ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన తన ఛాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో 55 మంది అర్హత పొందిన వీఆర్‌వోలు ఈ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరుగుతుందని చెప్పారు.అభ్యర్థులు కనీసం అరగంట ముందుగా, ఉదయం 9:30 ని.కల్లా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. పరీక్షను నిర్బంధంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు, రెవెన్యూ, వైద్య, విద్యుత్ శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
25 జూలై 2025

# పాడిరైతుల సమస్యల పరిష్కారానికి సత్వరచర్యలు చేపట్టాలి

★తెలంగాణ పాడిపరిశ్రమాభివృద్ధి సహకారసమాఖ్య డిడి, కడ్తాల్ విజయడైరీ చైర్మన్‌లను సత్కరించిన కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 24): పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేలా ప్రభుత్వం, విజయడైరీ ప్రత్యేకచొరవచూపాలని కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి కోరారు. కడ్తాల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో నాణ్యమైన పాల సేకరణపై గురువారం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో లక్ష్మినర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య డిప్యూటీ డైరెక్టర్ మోహన్‌మురళి, కడ్తాల్ పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ ప్రాణేష్‌కుమార్‌లను శాలువాలతో సత్కరించి లక్ష్మినర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల బిల్లులు సకాలంలో చెల్లించాలని, ప్రభుత్వం అందించే బోనస్‌ను పాల బిల్లులతోపాటే జమ చేయాలని కోరారు. రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలు, పశుగ్రాసం, దాణా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ మోహన్‌మురళీ, మేనేజర్ ప్రాణేష్‌కుమార్‌లను ఆయన కోరారు. పాడి పశువుల పెంపకంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సకాలంలో పాల బిల్లులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల అయ్యే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. పాడి రైతుల యొక్క సమస్యలను సత్వరమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, రైతులు, నాయకులు జోగు వీరయ్య, మంగళపల్లి నర్సింహ్మ, గంప శ్రీనివాస్, గూదె రాములు, వెంకట్ రాములుగౌడ్, మహేష్, రంగయ్య, జంగయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేడు గ్రామములో ఎన్ఆర్ ఐ. శ్రీనివాస్ స్వంత డబ్బుతో విద్యార్థులకు బ్యాగ్‌ల పంపిణీ



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:24): జిల్లేడు గ్రామములో గురువారం నాడు ఎన్ ఆర్ ఐ. పొట్టి శ్రీనివాస్ తన స్వంత డబ్బుతో విద్యార్థులకు బ్యాగ్ లు, ఈ రోజు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా గ్రామములోని పాఠశాల ఆవరణలో 40. మంది విద్యార్థుల కు బ్యాగుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం స్థానిక మాజీ సర్పంచ్ మీది గడ్డ బాబు రావు ఆధ్వర్యములో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పాడ కంటి వెంకటేష్, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్, పొట్టి బాల్ చెంద్రాయ్యా, కొండి యాదయ్య, మాజీ ఎం పి టి సి ప్రమోద్ రావు, గుబ్బం పల్లి మల్లేశ్, అంజయ్య, లింగని నర్సింహులు, జంగిరు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పంచతంత్ర పార్కులోని ఓపెన్ జిమ్ పరికరాలకు మరమ్మతులు చేయాలి: సీనియర్ సిటిజన్స్

గండిపేట్, మేజర్ న్యూస్ (జూలై 24)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19 వార్డు అభ్యుదయ నగర్ కాలనీ కి చెందిన పంచతంత్ర పార్క్ లో మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర గురువారం కాలనీవాసులకు తడి పొడి చెత్త పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యుదయ నగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని కమిషనర్ కు పంచతంత్ర పార్క్ లోని సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు సీనియర్ సిటిజన్స్ మాట్లాడుతూ పంచతంత్ర పార్క్ లో ఉదయం సాయంత్రం సమయాల్లో సీనియర్ సిటిజన్స్ తో పాటు కాలనీలోని చిన్నారులు వ్యాయామం తో పాటు వాకింగ్ చేస్తుంటారన్నారు. స్థానికులు ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో గతంలో బిజిఎంసి అధికారులు ఓపెన్ జిమ్ ను పంచతంత్ర పార్క్ లో ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. నేడు ఓపెన్ జిమ్ లోని పరికరాల నిర్వహణ కొరతతో పాడైపోయానన్నారు. ఓపెన్ జిమ్ పరికరాలను వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశామన్నారు . కార్యక్రమంలో డి ఇ .యాదయ్య, మాజీ



కార్పొరేటర్ భర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల నరేందర్, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. శివరామిరెడ్డి , ఉపాధ్యక్షులు ఎం. రామలింగం, అసోసియేట్ అధ్యక్షుడు కొండ ఆనంద రెడ్డి, కొంపెల్ల కామేశ్వరరావు , మల్లయ్య , బెంజిమెన్, ఓబుల్ రావు,హరి ఓం, ధరంవీర్ సింగ్, కారింగుల చంద్రశేఖర్, గోవర్ధన్ సింగ్, సుబ్బారావు, గోవర్ధన్ రెడ్డి , నరేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బోరు మోటార్‌కి మరమ్మతులు చేయించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 24)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ ప్రాంతానికి చెందిన 4వ వార్డు లో బోర్ మోటర్ చెడిపోవడంతో. ప్రజల కు నిత్యవసరాలకు నీళ్లు లేక తీవ్ర ఇ బ్బ ం ద్ ు ల క్ ు గురవుతున్నారని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట విష్ణు , సుదర్శ న్ .టిల్లు ముదిరాజ్ లు కలిసి బోర్ మోటార్ కి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిష్కరిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంకేపల్లి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు చురుకుగా పనులు ప్రారంభించిన ఆర్డీఓ చంద్రకళ

▶▶ వర్షం కురుస్తున్న లెక్కచేయకుండా భూమి చదును చేస్తున్న జెసిబి దోజర్లు ▶▶ అధికారుల పర్యవేక్షణ కొరకు తాత్కాలిక కార్యాలయం ప్రారంభించిన ఆర్డీఓ చంద్రకళ

▶▶ యుద్ధ ప్రాతిపదికన రైతులకు ఇచ్చిన 300 గజాల స్థలం కొరకు లేఅవుట్ నిర్మాణానికి అధికారుల ఏర్పాట్లు





మొయినాబాద్ మేజర్ న్యూస్ (జూలై 24 ) ఎంకేపల్లి భూనిర్వాసిత రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు రెవెన్యూ అధికారులు వర్షం వస్తున్న లెక్కచేయకుండా హెచ్ఎండిఏ అధికారులతో లేఅవుట్ నిర్మించేందుకు గురువారం సర్వే నంబర్ 180లో రెవెన్యూ పోలీసు అధికారుల కొరకు తాత్కాలిక కార్యాలయాన్ని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ ప్రారంభించారు ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాటతో పాటు గోశాల పనులు కూడా ఎటువంటి ఆటంకం లేకుండా చురుకుగా కొనసాగించాలని తాసిల్దార్ గౌతం కుమార్ కు ఆమె సూచించారు సాగిస్తున్నారు ఇక్కడ ప్రతిరోజు రెవెన్యూ అధికారులు పోలీసులు పర్యవేక్షించాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఏసిపి కిషన్ గౌడ్ సిఐ పవన్ కుమార్ రెడ్డి హెచ్ఎండిఏ అధికారులు రవీందర్ సత్యనారాయణ





మండల సర్వేయర్ జలజ గిర్దవర్ రాజేష్ రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా కెటీఆర్ జన్మదిన వేడుకలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 24) : మండల కేంద్రంతోపాటు మండల పరిదిలోని వెల్జాల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో ఐటి రంగాన్ని అభివృది చేసి రాష్ట్రంలోని యువతకు ఉపాది అవకాశాలు కల్పించిన ఘనత కేటిఆర్‌కే దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింహ, మాజీ జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, మాజీ ఎంపీపీ నిర్మలశ్రీశైలంగౌడ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, చంద్ర శేకర్‌రెడ్డి, రెహ్మాన్, మాజీ సర్పంచ్ లు జ్యోతయ్య, బాలకిష్టయ్య, గ్రామ బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలంయాదవ్, పాండునాయక్, రాములు, చంద్రశేఖర్‌రెడ్డి, యాదయ్య, కటికల శేఖర్, శంకర్, విఠల్, జగన్‌రెడ్డి, కాన్గుల జంగయ్య, తుమ్మ రమేష్, సంపత్, లక్ష్మణ్ నాయక్, కోర్ర శంకర్, చంద్రయ్య,కిషన్, నాయకులు పెంటయ్య గౌడ్, యాదయ్య, శ్రీరామ్, జంగయ్య, రమేష్, రాజు, గోవర్ధన్ గౌడ్, పరందములు, సంపత్, అంజి, తిరుపతయ్య గౌడ్, లింగం, సత్యం గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి : రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై24) పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటి వాటిని సమరక్షించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలనుపట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఆమనగల్లు పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ తో కలిసి హాజరై కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. అంతకుముందు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సయ్యద్, ఖలీల్, ,శ్రీను నాయక్ ,వసుపుల సాయిలు, మాజీ కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య, సుక్క నిరంజన్ గౌడ్,కొమ్ము ప్రసాద్, ,వెంకటేష్, గణేష్, అబ్బ, సతీష్, రాములు, పంతు నాయక్ ,నిరంజన్, రఫీ, యాదయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు నిధుల మంజూరు

- అంతారం గ్రామంలో 7 మందికి లక్ష రూపాయల చొప్పున అకౌంట్లో జమ..
- ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు...
- టిఆర్ఎస్ ప్రభుత్వం పై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు
- డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్
- తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి
- తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే నాగప్ప

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూలై 25:-** తాండూర్ నియోజకవర్గంలో గృహలేని పేదల కల నెరవేరేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణ చర్యలు ప్రారంభించినట్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డి సి సి బి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే నాగప్ప తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇండ్లు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం వెనుకాడదని అన్నారు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు రూ.5 లక్షల మంజూరును నాలుగు విడతలుగా అందజేస్తామని స్పష్టం చేశారు. దీని ద్వారా పేదల గృహ కలను నిజం చేస్తామని తెలిపారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి గ్రామాలలో ఒక డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం చేపట్టలేదని పేర్కొన్నారు గ్రామీణ పేదలు, గృహలేని వారు వారి పాలనలో నిర్లక్ష్యం పాలయ్యారు" అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాల అమలుకు కృషి చేస్తోందని, ప్రజల అభివృద్ధే తమ లక్ష్యమని తెలిపారు. తాండూరు



ఎమ్మెల్యే ముయ్యాని మనోహర్ రెడ్డి కృషితో తాండూరు అభివృద్ధి కొనసాగుతుందని పేర్కొన్నారు అంతారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మంజూరైన వారు బేస్ మిట్టు (బిబిఎల్) నిర్మాణం చేపట్టిన వారంలోనే వారి ఖాతాలోకి లక్ష రూపాయలను జమ చేసినట్లు తెలిపారు తాండూరు మండలంలో ఉన్న ఇందిరమ్మ లబ్ధిదారులు ఎలాంటి అపోహలకు గురి కాకుండా ఇందిరమ్మ ఇండ్లు త్వరితంగా పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు .

ఇందిరమ్మ ఇళ్లతోపాటు రేషన్ కార్డులు, వృద్ధాప్య పింఛన్లు, రైతులకు పంటల నష్ట పరిహారాలు వంటి హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమములో. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, డైరెక్టర్లు ఉదయ భాస్కర్ రెడ్డి, పెండా నర్సింలు, కాంగ్రెస్ యువ నాయకులు హరీశ్వర్ రెడ్డి, కరణ్ కోట్ జగదీష్, మాజీ వార్డు సభ్యులు బీజే శ్రీనివాస్, ఎల్. రాజేందర్ రెడ్డి, వసీం, ఇందిరమ్మ కమిటి సభ్యులు పుల్లా ప్రభాకర్, సీహెచ్ వెంకటమ్మ, పెండా జయమ్మ, జంగని మొగులయ్య, గ్రామ పెద్దలు బొడ్డె అనంతయ్య, కోస్గి ఆశన్న, లాలప్ప, మడుగుల లక్ష్మయ్య, ముస్తఫా, బొడ్డె ప్రభాకర్, తుమ్మలపల్లి రాములు, మ్యాతరి ఉశనప్ప, మౌలానా రఫీక్, తాండ్ర రామకృష్ణ, తాండ్ర స్వామిదాస్, యువకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కొరత లేదు.. తాసిల్దార్ భరత్



**పూడూర్, మేజర్ న్యూస్ (జూలై 24):** వర్షాకాలం సీజన్ కు సరిపడా యూరియా అందుబాటులో ఉందని తాసిల్దార్ భరత్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో వ్యవసాయ అధికారి తులసిరామ్,ఎస్ఐ భరత్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డితో కలిసి యూరియా నిల్వాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. పంట తెగులు నివారణ కొరకు రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలను పాటించాలని అన్నారు. క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించి అధిక దిగుబడులు పొందాలన్నారు. ఎవరైనా యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎన్నికలకు సిద్ధం కావాలి...

## బిజెపి శ్రేణులు సమీక్ష సమావేశం



**పూడూర్,మేజర్ న్యూస్ (జూలై 24):** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి,ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు,ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు మల్లేశం తెలిపారు. గురువారం మండల పరిధిలోని మన్నెగూడ పార్టీ కార్యాలయంలో మండల స్థాయి నాయకులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని గాలికి గాలికి వదిలేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాఘవేందర్,జిల్లా అధికార ప్రతినిధి రవీందర్,మాజీ మండల అధ్యక్షులు అనిల్, వెంకటయ్య,నాయకులు రాఘవేందర్ రెడ్డి,జంగయ్య, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పి. శ్రీశైల్ రెడ్డి
- ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు
- స్థానికం'లో గులాబీ జెండా ఎగురవేస్తాం
- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి

**యాలాల మేజర్ న్యూస్ :(జూలై 24)** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో యాలాల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి అధ్యక్షతన మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు,బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి పి. శ్రీశైల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,స్థానిక సంస్థల ఎన్నికలపై బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అవసరమైన కార్యాచరణపై ప్రధానంగా చర్చ జరిగింది.గ్రామ స్థాయిలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతును మరింత పెంచేందుకు ఏ విధంగా కార్యాచరణ ఉండాలి, ప్రజలకు పార్టీ సిద్ధాంతాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఎలా చేరవేయాలి అనే అంశాలపై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర



మీడియా అధికార ప్రతినిధి పి. శ్రీశైల్ రెడ్డి మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.

కాంగ్రెస్ ప్రజా సంక్షేమం,అభివృద్ధిని గాలికి వదిలింది.ప్రజాపాలన పేరిట ఈ మోసకారి ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి.ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి గులాబీ జెండా ఎగరేయాలి బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి.ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. అలాగే,గతంలో బీఆర్ఎస్ పార్టీ పాలనలో అమలైన పథకాలు, గ్రామాల్లో అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలను గుర్తుచేయాలన్నారు.ప్రస్తుతం గ్రామాల్లో ఏ విధమైన సమస్యలు ఉన్నాయో తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు బీఆర్ఎస్ నేతలు కృషి చేయాలని నిర్ణయించారు.రోడ్లు,నీటి సమస్య, పింఛన్లు, పథకాలు లాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు,

ఈ సమావేశంలో యాలాల సహకార సంఘం వైస్ చైర్మన్ వడ్డే రాములు,మాజీ వైస్ ఎంపీపీలు అనంతయ్య ముదిరాజ్, రమేష్, శివకుమార్,మాల్ రెడ్డి,మాజీ ఎంపిటీసీలు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాజీ సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో ఊపిరి నింపిన రాజబొల్లారం

- ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ
- యువత, నాయకుల ఉత్సాహం ఆదర్శంగా నిలిచింది




**మేడ్చల్, మేజర్ న్యూస్, (జూలై 24):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజబొల్లారం వార్డులో 100రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం వన మహోత్సవ కార్యక్రమం జరగింది. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది, కార్మికులు, గ్రామ నాయకులు, యువత ఉత్సాహంగా పాల్గొని పలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రవీందర్ మాట్లాడుతూ, "యువతతో పాటు ప్రజలంతా ముందుకు వచ్చి సహకరిస్తుండటంతో వన మహోత్సవం విజయవంతంగా కొనసాగుతోంది. ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేయడమే లక్ష్యంగా మనం కృషి చేస్తున్నాం," అని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రవీందర్ రెడ్డి, సిస్టమ్ ఆపరేటర్ సురేష్, పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు. పచ్చదనం పెంపుతోపాటు గ్రామాన్ని ఆహ్లాదంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన ఈ చర్య గ్రామస్థుల ప్రశంసలు పొందుతోంది.

# ఆగస్టు 2న చలో కొడంగల్

- చేయూత వికలాంగుల పెన్షన్ దారులను ప్రభుత్వం ఆదుకోవాలి..
- ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మెట్లి సూర్య ప్రకాష్ మాదిగ



యాలాల మేజర్ న్యూస్ :(జూలై 24)చేయూత వికలాంగుల పెన్షన్ దారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ యాలాల అధ్యక్షులు మెట్లి సూర్య ప్రకాష్ మాదిగ కోరారు. మండల కేంద్రంలో వికలాంగుల,చేయుత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించారు. చేయూత వికలాంగుల పెన్షన్ దారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ యాలాల అధ్యక్షులు మెట్లి సూర్య ప్రకాష్ మాదిగ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా చేయూత పెన్షన్లు రూ. 2వేల నుంచి రూ. 4వేలు వికలాంగుల పెన్షన్లు రూ. 4వేల నుంచి రూ. 6వేలు పెంచుతామని హామీ ఇచ్చారని,ఈ హామీ ఇచ్చి రెండేళ్లు కావస్తున్న ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణం అన్నారు. ఈ హామీల అమలు కోసం ఈనెల 2న కొడంగల్ లో జరిగే చేయూత, వికలాంగుల పెన్షన్ దారుల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సును జిల్లా నలువైపుల నుంచి పెన్షన్ దారుల వేల సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి జిల్లా అధ్యక్షుడు పి,ఆనంద్ మాదిగ,ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ,ఎంఎస్ పి జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ,రమేష్ తదితరులు పాల్గొన్నారు,

# మర్పల్లి మండలంలో నేరాలను త్వరలో కట్టడి చేస్తాం

## మర్పల్లి యస్.ఐ అబ్దుల్ రహుఫ్.



మర్పల్లి మేజర్న్యూస్ (లై24) మర్పల్లి మండలంలో ఏలాంటి నేరాలున్న అతిత్వరలో కట్టడి చేస్తామని,మర్పల్లి యస్.ఐ అబ్దుల్ రహుఫ్ తెలిపారు. యువత చెడుకు దూరంగా ఉండాలని, గంజాయి,డ్రగ్స్ వంటివి ఆరోగ్యానికిఎంతో కీడు చేస్తాయని వాటికి దూరంగా ఉండాలని ఎవ్వరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాలుపడ్డ ఈవ్ టీచింగ్లకు పాలుపడ్డ అలాంటి వారిపై ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లదని వారి పై కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. డ్రంక్యాండ్ డ్రైవ్కుఉపేక్షించమని వారు మందు తాగి ఇతరుల ప్రాణాలపైకి వస్తుందంటే ఎట్టి పరిస్థితిలోవదిలేది లేదని ఆయన తెలిపారు. జూదం,మట్కా వంటి వాటికి యువత దూరంగ ఉండాలని,ఒక వేళ అలాంటి వారు పట్టుపడుతే వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. దొంగ తనాలు, దోపిడిలకు పాలుపడ్డ వారి పై కఠిన చర్యలు ఉంటాయని అఆయన అన్నారు. ఎవ్వరైనా న్యూసెన్స్లకు పాలుపడుతే కఠినచర్యలు ఉంటాయనీ ఆయన అన్నారు. యువత నేరాలకు దూరంగా ఉంటూ చదువు,ఆటలపట్ల తమ అభిరుచిని పెంపొందిఆయన తెలిపారు.

# స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్
- తెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్







సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 24) స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్, టెలికం అడ్వైజరి కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బూత్ అధ్యక్షులకు, శక్తి కేంద్ర ఇంచార్జ్ ల సమావేశంలో వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విధి విధానాలను గడపగడపకు తీసుకువెళ్తూ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, దిశ అడ్వైజరి కమిటీ మెంబర్ జానకిరామ్ చౌహన్, జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాడె మహిపాల్, బీజేపీ సీనియర్ నాయకులు చంద్రలింగం, బిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్, బీజేపీ ఉపాధ్యాక్షులు కొండా అంజి, వెన్నచేడ్ రాజు, రామకృష్ణ, బీజేవై ఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, కార్యదర్శి శాగంటి నర్సింహులు, బీజేపీ నాయకులు గోపాల్, శ్రీశైలం, గాదె మల్లేష్, ప్రభు, బెందురు అంజి, పుట్టపటి అంజి, రాజు, మోహన్, వెంకటేష్, కృష్ణ, అంజి, హన్మంతు, అంజి, శివ, సంతోష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# బూచన్పల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదినవేడుకలు



కేక్ కట్ చేస్తున్న బిఆర్యస నాయకులు

మర్పల్లి మేజర్న్యూస్ (జులై24)మర్పల్లి మండలంలోని బూచన్పల్లి లో కేటీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్యస్ మండల యూత్ అధ్యక్షుడు మధూకర్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. గ్రామ మేన్ కూడలిలో గురువారం మండల యూత్ అధ్యక్షుడు మధూర్ ఆధ్వర్యంలో బిఆర్యస్ నాయకులు యాదగిరి,రాజు,శ్రీనివాస్,రఫి,మల్లేశం,బక్కారెడ్డి,చెన్నారెడ్డి,విజెందర్రెడ్డి,ప్రశాంత్,మోహన్,ల్యోన్లు పాల్గోన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేదిబిఆర్యస్ ప్రభుత్వమని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ సర్పంచ్ల నుండి మండల ,జిల్లా పరిషత స్థానాలు బిఆర్యస్ పార్టీ కైవసం చేసుకుంటుందనీ వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చేపడుతున్న ప్రజావ్య తిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించి బిఆర్యస్పార్టీ పటిష్టతకు కృషి చేస్తూన్నామని వారు తెలిపారు. రుణమాఫి,రైతు బందు, పక్క గృహాలు వంటి వాటిపై ప్రజలకు వివరిస్తామనీ వారు తెలిపారు.

# కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కల నాటడం

## గ్రీన్ ఇండియా చాలెంజ్లో భాగంగా కీసర పెద్దమ్మ చెరువు వద్ద హరిత కార్యక్రమం




కీసర, (జూలై 24):తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) పుట్టినరోజును పురస్కరించుకొని గ్రీన్ ఇండియా చాలెంజ్లో భాగంగా కీసర గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి హరితసేన మహిళా విభాగ రాష్ట్ర అధ్యక్షురాలిగా నాయకపు మాధురి వెంకటేష్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. పుట్టినరోజులు, ప్రత్యేక దినాలను మొక్కల నాటడం ద్వారా అర్థవంతంగా మార్చుకోవాలి. హరిత తెలంగాణ సాధనలో మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనది. గ్రామీణ స్థాయిలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాము" అని పేర్కొన్నారు. కీసర పెద్దమ్మ చెరువు పరిసరాల్లో మొక్కలు నాటి కేటీఆర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిపిసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు గుర్రం మల్లారెడ్డి, బీఆర్ఎస్ కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు చినింగని బాలరాజ్, ఉపాధ్యక్షుడు సుమన్, కీసరగుట్ట దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రాగుల రమేష్ ముదిరాజ్, శీలం మల్లేశ్, రెడ్డ బోయిన మహేష్, రాగుల గణేష్, గోరంటి ప్రవీణ్, చెట్టి మధు యాదవ్, మిట్టపల్లి రాఘవేందర్, మెట్టు సతీష్, బైండ్ల టింకు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం



మోమిన్పేట్, మేజర్న్యూస్ (జులై 24): వంద రోజుల తీవ్ర టీబీ ప్రచారం భారత దేశంలో క్షయ వ్యాధిని నిర్మూలించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గురువారంమో మిన్ పేట్ మండలంలో గల వెల్నెల్ సబ్ సెంటర్లో 88 మంది రోగులకు టీబీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. 18 మంది రోగులకు ఎక్సే సజెస్ట్ చేశామని 33 మందికి టీబీ శాంపిల్స్ కలెక్ట్ చేసుకున్నామని మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుజల తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరికైనా మూడు వారాలకు మించి దగ్గు చాతిలో నొప్పి అలసట బరువు తగ్గడం జ్వరం రాత్రుళ్లు చెమట పట్టడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్ని సంప్రదించాలని ఆమె సూచించారు. అలాగే టిబి నివారించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్. మండల కేంద్రంలో మహాత్మా గాంధీ చౌరస్తా దగ్గర ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు దౌల్తాబాద్ బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కేటీఆర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి మహిపాల్ రెడ్డి మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బ్రాండ్ ఐటీ రంగంలో యువకులకు ఉద్యోగ అవకాశాలు పెంచడంలో కీలకపాత్ర పోషించి ప్రజల మనసును గెలిచిన గొప్ప నాయకుడు కేటీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపిపి మహిపాల్ రెడ్డి మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్.మాజీ జడ్పీటీసీ పకీరప్ప. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు. దౌల్తాబాద్ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి సంతోష్.ఆశప్ప.మాజీ ఎంపిటిసి కేశవరెడ్డి.మాజీ సర్పంచ్ అశోక్.మధు.మాజీ సర్పంచ్ శిరీష రమేష్.బాల్ రాజ్. రమేష్. వెంకటేష్.భీములు.ఆర్ మహేష్ కుమార్.కార్యకర్తలు పాల్గొన్నారు.



## కేటీఆర్ జన్మదినం... అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 24): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం ఎదులాబాదులోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో మండల బిఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నాగులపల్లి రమేష్, పన్నాల కొండల్ రెడ్డి పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదినం... రోగులకు పండ్లు పంపిణీ చేసిన బండారి శ్రీనివాస్ గౌడ్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూలై, 24): బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు- మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో కలిసి రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 24):విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మండల వైద్యాధికా కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గిరిజన హాస్టల్లో శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థులను పరీక్షించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అగాపే ఆశ్రమంలో నోట్ బుక్స్ పంపిణీ

### చేసిన మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జూలై 24) : పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్ అగాపే ఆనాథాశ్రమంలో పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకోసం పనిచేస్తున్న ప్రజా నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అగాపే ఫౌండర్, ఛైర్మన్ నేనే ఒగ్గు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలంటూ

# తహసిల్దార్‌కు వినతి

### టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు రమేష్



తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సంఘ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 24) ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్ పిసి) మూడు దశల పోరాటంలో భాగంగా గురువారం టీఎస్ యుటిఎఫ్ కుల్కచర్ల మండల కమిటీ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల తహసీల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, మండల కమిటీ సభ్యులు నరేష్, చంద్రయ్య, అజ్మత్, చందర్, మహేష్, ప్రకాశం, మల్లేష్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సద్దస్సులలో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి...

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్...



అధికారులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్.

పరిగి. మేజర్ న్యూస్ (జూలై 24). రెవిన్యూ సద్దస్సులలో తీసుకున్న దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండ పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం పరిగి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది తో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, పరిగి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ నవీన్ రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 24): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం కొడంగల్‌లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేశారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ హైదరాబాద్ నగరాన్ని ఓ గొప్ప నగరంగా తీర్చిదిద్దారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఐటీ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకురావడంలో ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, తాజా, మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, కోట్ల యాదగిరి, మహేందర్‌రెడ్డి, ఎరన్‌పల్లి శ్రీనివాస్, నెహ్రూనాయక్, రఘునాథ్‌రెడ్డి, రమేశ్‌బాబు, డాక్టర్ నవాజ్, నర్మదాకిష్టప్ప, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీర్ జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో పండ్ల పంపిణి



దోమ, మేజర్ న్యూస్ (జూలై 24):

బీఆరెస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీర్ జన్మదినం సందర్భంగా దోమలోని ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్ల పంపిణి కార్యక్రమం జరిగింది.బీఆర్ ఏస్ నాయకులు దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె.రాజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ బి.లక్ష్మయ్య,మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా పాషా, బీ ఆర్ ఏస్ యువజన విభాగం నాయకులు పకీర్ మైను,కొనసమ్ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ శ్రవణ్ కుమార్ రెడ్డి, గొల్ల శ్రీనివాస్, మైనార్టీ విభాగం యువకులుఅఖిల్ పాషా సివభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.